## ఆశ వదులుకున్న ఆమె ప్రేమ మళ్లీ వసంతంలా ఎలా విరబూసింది?

# నిరీక్షణ

కె. సునీతా నాయర్ కథ

''ప్రేమా...! ప్రేమ దొరకడం చాలా కష్టం. దొరికినా అది ఒక అగ్ని. అది ఒక తపస్సు. కానీ దొరికిందా ప్రేమ గొప్పవరం'' అన్నారు చలం.

''ద డిజైర్ ఆఫ్ ద మోత్ ఫర్ ది స్టార్;
ఆఫ్ ద నైట్ ఫర్ ది (టు)మోరో
ద డివోషన్ టు సమ్‌థింగ్ ఎఫార్ ఫ్రంద
స్ఫియర్ ఆఫ్ అవర్ సారో'' అన్నారు షెల్లీ.

ప్రేమకి ఎవరెన్ని అర్థాలు చెప్పినా, ఎవరెలా వివరించినా ప్రేమ ఒక అద్భుతమైన భావన. స్పందనలో రూపం దాల్చి, అనుభూతి పొరల్లో జీవం పోసుకుని, అలౌకిక ఆత్మానందాన్ని ఇచ్చే భావం పేరే ప్రేమ.

అలాగే, గుండెని కాల్చి, విరహపు మంటల్లో రగిల్చి, ఆరని తాపం రేపేదికూడా ప్రేమే!


నేను ఆ ప్రేమలోనే పడ్డాను. నీ ప్రేమలో పడ్డాను నా ప్రాణమా!

కానీ నువ్వు నా ప్రేమని ఏదో కారణంగా నిరాకరించి వెళ్లిపోయావ్. అయినా నేను నిన్ను నిరంతరం ప్రేమిస్తూనే వున్నాను.

ఎందుకంటే - నా పంచేంద్రియాల ధ్యేయం నువ్వే - నా మది కడలిలో సుడులు తిరుగుతూ ఉప్పొంగి పొరలే కెరటానివి నువ్వే కాబట్టి.

అన్ని నదులూ చివరకు సాగరంలో కలిసినట్టు, అన్ని దారులూ కూడలిలో కూడినట్లు, నా అన్ని ఆలోచనల కేంద్ర బిందువూ నువ్వే!

నువ్వే అనంతం, నువ్వే ఆనందం, నువ్వే



అద్వైతం, నువ్వే అజరామరం.

నీ ఊహ లేని జీవితం నాకు. శూన్య సదృశ్యం. నీకోసం చేసే 'తపస్సు'లో యుగాలుకూడా క్షణాలవ్వడం నీ మహిమే!

మౌనం, దీక్ష, ఆరాధన, సాధన, నిరీక్షణ - వెరసి నేను.

ఇది నా ఉన్మాదమో, ప్రేమ తత్వమో, సిద్ధాంతమో, వేదాంతమో నాకనవసరం. కానీ

నువ్వే నా అవసరం' పొరపాటునకూడా అపస్వరం' కావనే నమ్మకం.

నిన్ను కలసి, నీలో కరిగి, నువ్వే నేనుగా ఐక్యమవ్వడమే మోక్షం నాకు.

మోక్ష మార్గాలెన్నున్నా, ఆత్మ ప్రక్షాళనం కానిదే ముక్తి లభించదుగా - అయినా నీ తలపుల అమృత ధారల్లో అనుక్షణం తడిసే మనసు ప్రక్షాళనం కాక మరేమవుతుంది?

నీ రూపాన్ని కళ్లల్లో కాటుకలా అలంకరించుకుని, అధరాల్ని అమృతంతో, హృదయాన్ని ఆశతో నింపుకుని నీ కోసం అనుక్షణం నిరీక్షించే అభిసారికను నేను.

పరుగెత్తే కాలంనుండి (నువ్వు) స్తంభించిన నా జీవితాన్ని ఏనాటికైనా చూడకపోవన్నదే నా ఆశ.

ఎందుకంటే - ఆత్మసంకల్పం, ప్రేమ, నమ్మకం కంటే బలమైన, విలువైన శక్తులు ప్రపంచంలో లేవునేస్తమా! గాఢత్వపు అంచులకెదిగిన ఈ కోరిక... నీకెలా తెలుపను? కోరిక కాదది. ప్రార్థన. తపన.

నువ్వులేని నా జీవితం నడి సంద్రంలో నావలాంటిది.

చుక్కానిలేని పడవలాంటిది. సూర్యుడులేని పగలు లాంటిది. చంద్రుడులేని రేయిలాంటిది.

నువ్వులేని జీవనం దుర్భరం, దుస్సహం, జీవించే - మరణం.

నీ గుండె గదిలో సూది మొనంత స్థానం కోసం - ఈ జన్మంతానే కాదు. పది జన్మలైనా వేచి వుంటాను.

''నిధి చాలా సుఖమా? రాముని సన్నిధి సుఖమా?'' అన్న త్యాగరాజ కీర్తన వింటూ 'నీ సన్నిధే నా పెన్నిధి' అని ఎన్నిమార్లు అనుకున్నానో!

నీకోసం నేను చెందే ఈ ఆరాటం, తపన, చేసే ఆరాధన, తపస్సు ఎన్నటికీ వ్యర్థం కావు.

గురి, ధ్యేయం, లక్ష్యం, గమ్యం చూసి సంధించిన బాణం వెనక్కు ఎన్నటికీ వ్యర్థంగా తిరిగి రాదు.

ఇది మోసం కాదు. వ్యామోహం అంతకంటే కాదు.

'ఈ మరుభూమి జన్మకు మంచు వెన్నెల నువ్వే -

ఈ నరకకూప జన్మానికి నందనవనం నువ్వే!'

'ఏడ్చే కంట కన్నీరూ నువ్వే

నవ్వే కంట పన్నీరూ నువ్వే!'

నీ ధ్యానంలో ప్రాణం పోయినా హాయిగానే వుంటుంది నాకు. నిన్ను చూశాకే కదా నా జన్మ పరమార్థం అయింది నాకు!

నువ్వేమిచ్చినా ఆనందంగా స్వీకరిస్తాను. విషాదాన్నిచ్చినా, విరహాన్నిచ్చినా, విషాన్నిచ్చినా ఆనందంగా అందుకుంటాను. నీ సంతోషాల్ని నీకే ఉంచుకుని - నీ దుఃఖాల్ని మాత్రం నాతో పంచుకో ప్రాణమా!

వ్యాయుల ఫకీరు ప్రాణం ఎక్కడో చిలకలో వుండడం కల్పనా?

నా అనుభవంలో కాదు. ప్రాణం ఎక్కడైనా వుండొచ్చు. భద్రమైన చోట, కల్లాకపటంలేనిచోట, ఆనందం పొందేచోట, తగినచోట, ఆప్యాయతా, అనురాగాలు ఓలలాడేచోట, మనసు ఊరడిల్లేచోట, తనివితీరేచోట, గుండె ప్రేమతో తడిసేచోట,

గుండె గాయాలు నవనీతం తాకి ఆరే చోట -

ఆ చోటే - నీ హృదయం! నా ప్రాణం అక్కడుండడం న్యాయమేకదా!

'ఆకలయినవానికి దేవుడు అన్నం రూపంలో దర్శనమిస్తాడని' గాంధీగారన్నారు.

నా ఆత్మదాహానికి బహుశా నీ రూపంలో ప్రత్యక్షమయ్యాడేమో! నిస్సారమూ, నిర్జీవమూ, నిగుణమూ, నిర్వీర్యము, నిశాచరము అయిన నా ఈ జీవితానికి నీ ఆశలే కదా స్ఫూర్తినిచ్చి, స్వాంతన కూర్చేది!

'బాధే సౌఖ్యమనే భావన రానీవోయ్' అన్నదెవ్వరైనా అనుభవంలో తెలుస్తోంది. ఈ బాధలో సుఖం వుంది, సంతోషం వుంది. ఈ నిరీక్షణలో ఆశ ఉంది. శాంతి వుంది. అంతటి సౌందర్యం, సౌశీల్యం, సుగుణం కలబోసుకున్న మీలాంటి చందమామ వెన్నెల్లా రువ్వే చల్లని నవ్వుల జ్ఞాపకాలతో ఈ బతుకు బండిని సునాయాసంగా లాగగలను.

చివరగా -

'ఐ లవ్ దీ టు ద డెప్త్ అండ్ బ్రెడ్త్ అండ్ హైట్,

మై సోల్ కెన్ రీచ్ అండ్ ఇఫ్ గాడ్ ఛూజ్,
ఐ షల్ బట్ లవ్ దీ బెటర్ ఆఫ్టర్ మై డెత్...'

(భావం మాటలకందనప్పుడు, భాష, భావం, అరువుతెచ్చుకుని వెలిబుచ్చవలసి వస్తోంది.)

నా ప్రేమలో బలముంటే నిన్ను నా దరికి తప్పక చేరుస్తుందన్న కొండంత ఆశతో

శతకోటి ఆశల దీపాలు కళ్లలోనింపుకుని, నీకోసం అనుక్షణం, ప్రతి క్షణం ఇలా ఎదురుచూస్తూనే వుంటాను.

నువ్వు అవునన్నా, కాదన్నా
నీ మధూలిక

★ ★ ★

''జీతూ! నాకెందుకో 'మధు'ని చూడాలని పదేపదే అనిపిస్తుంది.

## ఓపిక

''నేనొక మోటార్ సైకిలు కనిపెట్టాను. దానికి పెట్రోలుగానీ, బ్యాటరీగాని ఏదీ అవసరంలేదు''

''అలాగా మరి దానికి ఏం కావాలి?''

''తొక్కడానికి ఓపిక కావాలి''

- సిహెచ్. వి. వి. ఎస్. మూర్తి (కొమరగిరిపట్నం)



పిచ్చిపిల్ల! భార్యను, బిడ్డను, ఒక కాలును పోగొట్టుకుని నిరాసక్తంగా బ్రతుకీడుస్తున్న నన్ను, నాకంటే వయసులో పది సంవత్సరాలు చిన్నదైన తను ప్రేమించడం ఏమిటి? అడొలసెంట్ భ్రమ కాకపోతే!

అప్పుడే ఐదేళ్లు గడిచిపోయాయి. ఊరిని వదిలివచ్చి - అలాగైనా తన మనసు మార్చుకుని, ఓ గృహిణియై, చక్కగా పిల్లా పాపలతో కళకళలాడుతుంటుందికదూ ఈపాటికి?!

ప్రయాణానికి వెంటనే ఏర్పాట్లు చెయ్యి. ఒక్కసారి మధుని చూసి వెంటనే వచ్చేస్తాను''

''అలాగే అన్నయ్యా!'' అంటూ నిష్క్రమించాడు జితేంద్ర.

★ ★ ★

''ఏమిటే నీ పిచ్చి! ఈ పిచ్చితోనే కదూ నాన్నని దిగులుతో అకాలమరణానికి గురిచేశావ్! చదువుకున్నానని, ఉద్యోగం వుందనేకదా ఈ మొండి పట్టుదల!

ఇంకా ఎంతకాలం ఎదురుచూస్తావే ఆ తిరిగిరాని చంద్రహాస్ కోసం? ప్రేమట ప్రేమ! కలల్లో, ఊహల్లో బ్రతకడం కాదు జీవితమంటే!''

నీకంటే చిన్నదాన్ని వయసులో అయినా నీకు చెప్పాల్సి రావడం నేను చేసుకున్న ఖర్మ...''

''నీలూ! నువ్వెప్పుడైనా ఎవరినైనా ప్రేమించావా?'' సూటిగా ప్రశ్నించింది మధూలిక.

''ఏం? నేను హాయిగా వుండడం చూసి భరించలేకపోతున్నావా తల్లీ?'' వెటకారంగా అంది నీలిమ.

అందుకే నీకు నా బాధ అర్థంకాదు. ప్రేమంటే తెలియని వాళ్లకు 'ప్రేమ' పిచ్చిలాగే కనపడుతుంది.

ఉద్యోగం వుందని - మొండి పట్టుదల అన్నావుకదూ! కాదే, ఆర్థికంగా నేను స్వంతంత్రురాలనై వుండకపోయి వుంటే నాన్నగారితో నేనూ చచ్చిపోయేదాన్ని. కాని మరొకరిని ఎన్నటికీ పెళ్లిచేసుకుని వుండేదాన్నికాదు.

ఒకటిన్నర సంవత్సరాల కాలం తనతో కాపురం చేసిన తన భార్యను మర్చిపోవడం చంద్రహాస్‌కి అసాధ్యమైనప్పుడు, ఐదు సంవత్సరాలకాలం నేను హాస్‌తో మానసికంగా కాపురంచేసి, అతన్నే భర్తగా ఆరాధించి, అతన్ని మర్చిపోయి మరో పెళ్లి... ఊహకూడా భయంకరంగా వుంది నీలిమా!

నా ఉనికి నీ భవిష్యత్తుకి, పెళ్లికి అడ్డమనుకుంటే, నేనూ, చంద్రహాస్‌లా ఎవరికీ తెలియని దూరాలకి వెళ్లిపోయి ఒంటరిగా ఇలాగే అతని జ్ఞాపకాలతో, తలపులతో జీవితం వెళ్లబుచ్చుతాను. అంతేకానీ...

మరెప్పుడూ నా పెళ్లి ప్రసక్తి తీసుకురాకు..''

''మే ఐ కమిన్...?''

అంతా విన్న చంద్రహాస్, ఏమీ ఎరగనట్లు తలుపు తట్టి అడిగాడు.

మంచువెన్నెల, మంచిగంధం, మల్లెపూలు కలిసినంత మనోహరమైన నవ్వు.

పాల సంద్రంలో అప్పుడే ఉదయించిన చంద్రబింబం లాంటి వర్చస్సు.

మౌనం ముగ్ధంగా మూర్తీభవించినట్లు,

హుందాతనం అందంగా రూపుదిద్దుకున్నట్లు...

తన చూపుల్నేకాదు... వింటున్న చెవుల్నికూడా నమ్మలేనట్లు విభ్రాంతయ్యో చూస్తుండిపోయింది మధూలిక చంద్రహాస్‌వైపు.

నీలిమ మెల్లగా నిష్క్రమించింది ఆ రూంనుండి.

ఆప్యాయంగా చాచిన చంద్రహాస్ చేతుల్లో గువ్వలా ఒదిగిపోయింది మధూలిక.

"హి, హు హాజ్ గాట్ ఎ ఫర్మ్‌విల్, కెన్ మౌల్డ్ ద వరల్డ్ టు హిమ్‌సెల్ఫ్''

*

